# నీతి అయోగ్‌కు వెనుకబాటుతనంపై వివరణ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో సామాజిక అభివృద్ధిపై కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి. సృజన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ అంశంపై జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ఈ నెల 26 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు దేశంలోని 5 రాష్ట్రాల నుండి 5 జిల్లాల కలెక్టర్‌లు ఎంపిక అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి 5 గురు జిల్లా కలెక్టర్లు హాజరు కాగా, ఆంధ్ర ప్రదేశ్ నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఇందులో భాగంగా గురువారం ప్రధానమంత్రి ముందు కలెక్టర్ జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ, రక్తహీనత పరీక్షల నిర్వహణ, రక్త హీనత నివారణకు తీసుకుంటున్న చర్యలు, విద్యాభివృద్ధి తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కర్నూలు జిల్లా తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ మూడు రాష్ట్రాలకు జంక్షన్‌గా ఉన్న జిల్లా అని, హైదరాబాదు, బెంగళూరు లాంటి అభివృద్ధి చెందిన ప్రదేశాలకు మధ్యలో ఉన్న జిల్లా, వ్యవసాయం మీద ఆధారపడిన జిల్లా అని జిల్లా గురించి కలెక్టర్ పరిచయం చేశారు. కర్నూలు జిల్లా లో హోళగుంద, మద్దికెర, చిప్పగిరి ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషనల్ బ్లాక్స్‌గా గుర్తించిందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాల్లో 70 శాతం ప్రజలు సీజనల్ గా వలసలు వెళుతున్నట్లు గుర్తించారన్నారు.. వెనుకబాటు తనం వల్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమస్యకు కారణం నిరక్షరాస్యత, పేదరికం, మూఢనమ్మకాలు కూడా ఒక కారణమన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 60 (96.7 శాతం) బాల్యవివాహాలను ఆపగలిగామన్నారు. గ్రామ సచివాలయాలు చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ యూనిట్లుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా హోళగుంద సమీపంలోని పెద్ద హరివాణం గ్రామానికి చెందిన నిర్మల అనే బాలికను ఉదాహరణగా కలెక్టర్ వివరించారు. నిర్మల... చాలా తెలివైన అమ్మాయి అని, పదవ తరగతిలో 90 శాతం పైగా మార్కులు సాధించిందని, ఈ అమ్మాయి తన కుటుంబ నేపథ్యం కారణంగా కాలేజీకి వెళ్లకుండా వ్యవసాయ కూలీగా పనికి వెళ్తూ పెళ్లికి సిద్ధ పడవలసి వచ్చిందని, అలాంటి పరిస్థితుల్లో ఆ అమ్మాయి బాల్య వివాహాన్ని నిరోధించి ఇంటర్మీడియట్ చేర్పించి చదివించడం జరిగుతుందని కలెక్టర్ వివరించారు. తల్లిదండ్రులకు సరియైన అవగాహన కల్పించి వారిలో మార్పు తీసుకు రావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

గ్రామ సచివాలయాల ద్వారా జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో ఇంటింటికీ వెళ్లి 5 నుండి 18 ఏళ్ల బాలికలను గుర్తించి, 11,000 మంది బాలికలను స్కూల్ కి రప్పించ గలిగామని కలెక్టర్ తెలిపారు. వలస వెళుతున్న విద్యార్థులకు సీజన్ వసతి గృహాలను ఏర్పాటు చేశామని, అనీమియా విముక్త జిల్లాగా తీర్చిదిద్దేందుకు 86% బాలికలకు అనీమియా టెస్టులను నిర్వహించామని, అందులో 42 శాతం మంది బాలికలకు రక్తహీనత ఉందని గుర్తించి, వారికి న్యూట్రిషన్, ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించడం, డీ వార్మింగ్ చేయగలిగామని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు విద్యా కానుక ద్వారా స్కూల్ కిట్స్, అమ్మఒడి ద్వారా 15 వేల రూపాయల సహాయం వంటి పథకాల ద్వారా విద్యార్థులు విద్యకు దగ్గర అవుతున్నారని తెలిపారు. కళ్యాణమస్తు, షాది తోఫాల ద్వారా లక్ష రూపాయల సహాయంతో పాటు 10 వ తరగతి పూర్తి చేయాలన్న నిబంధన వల్ల బాల్యవివాహాలను అరికట్టడానికి వీలవుతోందని కలెక్టర్ వివరించారు. బాలికా విద్యను మరింత ప్రోత్సహించే విధంగా, జిల్లాలో మరింత మంది నిర్మల లను చూసే దిశగా చర్యలు తీసుకోవడం తో పాటు ఆరోగ్యకరమైన, సామాజిక, ఆర్థికాభివృద్ధితో కూడిన జిల్లాగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తన ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

# జీనియస్ గ్లోబుల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలంటు ధర్నా

**గోనెగండ్ల డిశంబరు 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని జీనియస్ గ్లోబుల్ పాఠశాలను నిబంధనలకు వ్యతిరేఖంగా ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేయడం జరిగిందని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, కావున ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని బీసీ,ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసన్న డిమాండ్ చేశారు.గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట అర గంట పాటు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో దాదాపు 700 మంది విద్యార్థులు చదువుతున్నారని అయితే పాఠశాలకు ఒక్క అడుగు దూరంలోనే పెట్రోల్ బంక్ ఉన్నదని అక్కడ ఏమైన ప్రమాదం జరిగితే పాఠశాలలో విద్యార్థుల పరస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు.విద్యార్థుల జీవితాల పాఠశాల యాజమాన్యం చెలగాటం అడుతుందని వారన్నారు.అప్పటి ఎంఈవో నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇచ్చారని ఆయన పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ పాఠశాలలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు కూడా లేని ఉన్నారని వారు ఆరోపించారు.కావున విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.



# నమ్ముకున్న వారిని నట్టేట ముంచిన వైఎస్ జగన్ - మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వాడుకొని వదిలేయడం జగన్‌రెడ్డి నైజమన్నారు.అలాగే తన సొంత ప్రయోజనాల కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్ష్యమన్నారు.అదే విధంగా చెప్పేదొకటి చేసేదొకటి విశ్వసనీయతలేని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని,57 నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైందని తీవ్ర విమర్శలు గుప్పించారు.అదే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓట్లువేసి గెలిపించిన పులివెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారన్నారు.తనను ఎత్తుకుని పెంచిన చిన్నాన్నను కిరాతకంగా హత్యచేసిన నేరస్థులను రక్షించారన్నారు.అలాగే ఎంపిగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన కడప ప్రజలను మోసం చేశారన్నారు.అదే విధంగా కడప స్టీల్ ప్లాంట్ లేదని అన్నమయ్య బాధితులను నట్టేట ముంచేశారన్నారు.కృష్ణ,తుంగభద్ర జలాల పై హక్కులను దారాధాత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశారన్నారు.అలాగే తల్లికి,చెల్లికి ద్రోహం చేశాడన్నారు.తండ్రికి ఆత్మగా పేరుబడ్డా కేవీపీ రామచంద్రరావు,నీడగా ఉన్న సూరీడు నేడు జగన్‌రెడ్డి వెంట లేరన్నారు.అదే విధంగా నమ్ముకున్న జైల్‌మేట్‌కు అన్యాయం చేశాడన్నారు.నమ్మిన ఎమ్మెల్యేలకు ద్రోహం చేశాడన్నారు.నమ్మిన ఓట్లువేసిన దళితులు,మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంట్‌లో ఓటువేశారన్నారు.అదే విధంగా వలంటీర్లను మోసం చేశాడన్నారు.సీపీఎస్ రద్దు హామీ పై ఉద్యోగులను మోసం చేశాడన్నారు.అలాగే మద్యపానాన్ని నిషేధం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టారన్నారు.నాసిరకం మద్యం పోసి మహిళల మంగళ్యాలను తెంచుతున్నరన్నారు.రైతుభరోసా కింద మే నెలలోనే ఒకేసారి రూ.12,500లు ఇస్తామని చెప్పి రైతన్నలకు తీరని అన్యాయం చేశారన్నారు.విద్యుత్‌చార్జీలను పెంచనని హామీ ఇచ్చి మాటతప్పి మడమతిప్పి రూ.64వేల కోట్లు విద్యుత్ భారాన్ని మోపి కరెంట్ కోతలు పెట్టారన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1.14లక్షల కోట్లు దారి మళ్లించారన్నారు.అలాగే 120 సంక్షేమ పథకాలను రద్దు చేశాడన్నారు.అదే విధంగా 14లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేయడం జరిగిందన్నారు.బ్యాక్‌లాగ్ పోస్టులు 1.40లక్షలు భర్తీ చేయకుండా సామాజిక న్యాయం గొంతుకోశారన్నారు.ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని,2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి యువతకు నమ్మకద్రోహం చేశారన్నారు.సీబీఐ జగన్‌రెడ్డి పై నమోదుచేసిన 11 ఛార్జ్‌షీట్లల్లో తన సహ నిందితుడిగా మోపిదేవి వెంకటరమణ ఉన్నారన్నారు.అలాంటి మోపిదేవిని రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తప్పించి నమ్మకద్రోహానికి ఒడిగట్టారన్నారు.అదే విధంగా రాజధాని అమరాతి పై కేసులు వేయడంతోపాటు జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా అనుచరుడిగా ఉన్నా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి విషయంలోను నమ్మకద్రోహానికి పాల్పడ్డారన్నారు.చివరకు ప్రశాంత్ కిషోర్ నమ్మకాన్ని కూడా కోల్పోయిన జగన్‌మోహన్‌రెడ్డికి విశ్వసనీయలేదన్నారు.అందుకే జగన్‌రెడ్డిని ప్రజలు నమ్మకద్రోహి అంటున్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తీవ్ర విమర్శల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీతోపాటు బనగానపల్లె నియోజకవర్గ తేదేపా పరిశీలకులు కనుమూరి బాజీ చౌదరి ఉన్నారు.



# ఎమ్మెల్సీ మీ స్థానం ఏమిటో..అందరికీ తెలుసు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గత ఎన్నో ఏళ్లుగా అమలవుతున్న పథకాలకు ఎవరు అప్పులు చేయకపోతే జగన్ మాత్రం తన హయాంలో రూ.11లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. జగన్ ఇచ్చిన సంపూర్ణ మద్యపాన నిషేదం హామీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రమంత్రి మండలిలో 20మంది బడుగు,బలహీన వర్గాల వారు మంత్రులుగా ఉన్నా కనీసం వారు ఒక్క పని కూడా చేయని స్థితిలో ఉన్నారని సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణ అని ఆయన చెప్పిందే రాష్ట్రంలో నడుస్తుందని ఇక బడుగు,బలహీన వర్గాలకు ఎందుకు పదవులు అని ప్రశ్నించారు. కార్పొరేషన్ల చైర్మన్‌లకు ఎలాంటి అధికారం,నిధులు లేవని చివరకు ఎమ్మెల్సీగా ఉన్న డాక్టర్ మధుసూదన్ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా కొనసాగుతున్నారని ఆయన ఎంతమందికి రుణాలు ఇచ్చారో చెప్పాలని నిలదీశారు.

# ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేవిధంగా..వైకాపా దౌర్జన్యాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వైకాపా నాయకులు తమ దౌర్జన్యాలతో పోలీసులను, మీడియాను భయపెట్టుకొని అధికారం చెలాయిస్తున్నారన్నారు. ఎన్నికల దగ్గరకు వస్తున్నాయి కాబట్టి వైకాపా అరాచకాలను ప్రజలకు వివరిస్తు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి తాను వెళ్తుంటే ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆళ్లగడ్డలో రౌడీయిజం, గుండాయిజం వైకాపా నాయకులు తీసుకువస్తున్నారని ఆరోపించారు. మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి హుందాగా రాజకీయాలు చేసేవారని కితాబిచ్చారు. మీ పెద్దనాన్న చూసైనా రాజకీయాలు హుందాగా చేసేవిధంగా నేర్చుకోవాలన్నారు. ప్రతిపక్షాలను, మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అధికార పక్ష నాయకుల లక్షణమన్నారు.ఈదౌర్జన్యపాలన ఇలాగే కొనసాగితే మీ కుటుంబాలలోని వారు చేసే అవినీతికి సంబంధించిన పూర్తి అధారాలు నా దగ్గర ఉన్నాయని త్వరలో బయటపెడతానని ఘాటైన వ్యాఖ్యాలు చేశారు. ప్రజల పక్షాన టిడిపి ఉందని గుర్తుంచుకోవాని ఆమె తెలిపారు.

# చర్చిలో నగదు మాయం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పగులగొట్టబడి ఉండడం చూసారు.. వెంటనే చర్చి పెద్దలకు విషయం తెలిపి అందురు చర్చిలోపలికి వెళ్లి చూడగా అక్కడ కూడా బీరువా తలుపులు తీసి ఉండడంతో పాటు అందులో దాచిన నగదు పది లక్షలు కనిపించలేదు. వెంటనే ఈ విషయంలో గ్రామంలో తెలియగా చర్చి పెద్దలు కోసిగి పోలీసులకు సమాచారం అందించారు.. దీంతో ఎస్ఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు.. అనంతరం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి చోరీ విషయాన్ని తీసుకెళ్లారు.. దీంతో వారు క్లూస్ టీమ్‌తో పాటు డాగ్ స్క్వాడ్‌ను సంఘటన స్థలానికి పంపారు.. క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్‌లు వచ్చి దొంగతనం జరిగిన ప్రాంతంలో పరిస్థితిని గమనించారు.. అంతేకాక చోరీ జరిగిన ప్రాంతంలోని వస్తువులను స్థలాలను పోలీసుల కుక్కతో పరిశీలించారు.. కుక్క చర్చి పక్కకు వెళ్లి అక్కడి నుండి పలుచోట్లకు తిరిగి చర్చి వద్దకే వచ్చింది.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు..

# మల్లన్న సాక్షిగా మంత్రి,ఏమ్మేల్య్ మధ్య బగ్గుమన్న విబేదాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** ట్రస్ట్‌బోర్డు సభ్యులను,ఏమ్మేల్య్‌ను సముదాయించారు.క్షేత్ర అబివృద్ధిపై తిరుమల్లో ఎవిధంమైన నిర్ణయాలు తీసుకుంటారో వాటిని అధ్యయనం చేసి ఎటువంటి విభేదాలు లేకుండా ఓకరి అలోచనను మరోకరిమి పంచుకుంటూ ముందుకు వెళ్దామని చెప్పారు.ట్రస్ట్‌బోర్డు సభ్యులు వీరుపాక్షయ్యస్వామి మాట్లడుతూ డోనర్‌లు ఎక్కువ మొత్తంలో బరించాలంటే అంత సాధ్యం కాదని వారించుచుండంతో మీరు చేప్పేది అర్ధం అవుతుంది మీరు చేప్పేది అర్ధం చేసుకోకపోతే నేనేమే చేయలేను ఏదైన ఉంటే ముఖ్యమంత్రితో మాట్లడి వారు ఏది ఫైనల్ చేస్తే దానినే పాటించుదామని అన్నారు. దయచేసి మీరు మైకు అక్కడ పెడితే హుందా తనంగా, గౌరవంగా ఉంటుందని చురకలు అంటించారు. ఈక్రమంలోనే ఏమే మ్ల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లడుతూ పెద్ద మొత్తంలో ఇచ్చే వాళ్లు లేరులేన్నా అంతా నీవు అట్లా అనుకుంటే ఎట్టా అన్నా అని హితువు పలికారు. మంత్రి స్పదిస్తూ ఇచ్చే వాళ్లు లేరంటే స్థలాలు ఎలాగు అలాట్‌మెంటు చేయడం ఎందుకు అట్లా అంటే అందరు బోర్డులు పెట్టుకుంటూ పోతుంటే నిర్మాణాలు జరగవు కదా.. అని వాదించారు. ఈక్రమంలోనే ఏమ్మేల్య్ మాట్లడుతూ దేవస్థానంకు బోర్డు ఇకెందుకు, తీర్మాణాలు ఎందుకు పనిలేకనా అని అన్నారు. మంత్రి స్పదిస్తూ మీ మాటను కూడా గౌరవిస్తాను చక్రపాణి అన్నా ఎలా చేయాలి, ఏమి చేయాలి అని కూడా మీతో మాట్లడుతానులే అని ఓకింత అసహనంగా మాటల్లో వ్యక్త పరిచారు. మంత్రి,ఏమ్మేల్య్ మధ్యన మాటల పర్వం అంతా అసహనంగానే కోనసాగినట్టయింది.ఎండోమెంటు బోర్డు అనేది సర్వం మేము అనేది సరికాదు అంటూ బోర్డుకు ఒక పరిమితం ఉంటుంది అంతేగాని ప్రభుత ్వం,ముఖ్యమంత్రి స్థాయిలో తీసుకున్న నిర్ణయాలను డిబెట్ చేయడం కోసమో, ప్రశ్నించడం కోసమో బోర్డు ఉన్నదంటే ఏట్లా అది సరికాదని అన్నారు.స్థానిక శాసన సభ్యుల వారి యొక్క అబిప్రాయంను కూడా ముఖ్యమంత్రికి తేలియజేయడం జరుగుతుందని అన్నారు.ఏది జరిగినా ముఖ్యమంత్రి సమక్షంలో తెల్చుకుని నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు.వాదోపవాదాల అనంతరం మంత్రి మాట్లడుతూ ఇరువురి అబిప్రాయాలు కూడా ఓకే విధంగా ఉడడం జరుగుతుందని మా మధ్య విభేదాలు ఏమి లేవని కోస మేరుపు అంటించారు మంత్రి. ఈ విధంగా సభా వేదికపైన వాదోపవాదాలతో సభ ముగిసింది.నాకు అ మల్లికార్జున స్వామివారి మీదా భక్తి భావంతో చెప్పడం జరుగుతుంది పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా నిర్వహించాలని ఇంజనీరింగ్ అదికారులను కోరడం జరుగుతుందన్నారు.మంత్రి,ఏమ్మేల్య్ మాటల పర్వం స్థానికుల్లోని చరవాణిల్లో చక్కర్ల కోట్టడం గమనార్హం. ఈ అరంభ అభివృద్ధి అలజడిని అ శ్రీశైల మల్లన్నే అంతిమ తీర్పుతో చక్క బెట్టాలని మల్లన్న భక్తులు కోరుతున్నారు.

# రంగులు మారుతున్న.. రాజకీయాలు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** మల్కిరెడ్డి నమ్ముకున్న జగన్‌కు న్యాయం చేశాడు. ఇలాంటి తరుణంలో భూమా మృతి చెందడము జరిగింది.దీనితో తెలుగు దేశం పార్టి భూమా వారసుడుగా బ్రహ్మానందరెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేయగా అప్పటి వరకు తెలుగు దేశంలో ఉన్న శిల్పాఉన్నటుండి వైసిపి తీర్థము పుచ్చుకున్నారు. అయిన మల్కిరెడ్డి పార్టి అదేశాలమేరకు శిల్పా విజయం కోసం కష్ట పడ్డారు. చివరకు పార్టి అధ్యక్షులు వైయస్ జగన్ ప్రచారము కోసం నంద్యాలకు రాగా అయనకు 15 రోజుల పాటు తన ఇంట్లో బస ఏర్పాటు చేశారు. కాని అపజయము పొందారు అయితే ఉప ఎన్నికలు తన ఓటమిని కోరుకుని వైసిపి పార్టి విజయానికి శ్రమించిన వ్యక్తి మల్కిరెడ్డి అలాంటి వ్యక్తిని గురువారము ఉన్నటుండి మాజీ యంయల్ఎ భూమా కులువడము నంద్యాలలో పెద్ద చర్చయనీయాంశముగా మారింది.ఎందుకు ఏమిటంటే ఉప ఎన్నికల, 2019లోతండ్రి కుమారుదు విజయానికి శ్రమించిన మల్కిరెడ్డికి శిల్పాతో పాటు వైసిపి పార్టి మాట తప్పారు, మడమ తిప్పిందని చెప్పాలి. ఎలా అంటే పార్టి పదతవి కూడా ఇవ్వలేదు.అయినిన సరే అక్కడే ఉన్నారు. మున్సిపల్ ఎన్నికలో తన సతీమణికివస్తుందని అశించారు కాని భంగపడ్డారు పోటీగా శిల్పా సతీమణి కూడా కౌన్సిలరుగా ఎన్నిక కాబడ్డారు పోటీల్లో ఉన్నారు.దీనితో పార్టి దానికి మైనార్టిలకు కట్టబెట్టింది., అయిన మల్కిరెడ్డి పట్టువదలని వి క్రమార్కుడిలా పార్టి వెంట నడిచారు. చివరికు ఎమ్మెల్సీ వస్తుందిన చివరిగా అశ పడ్డారు అప్పుడు కూడా భంగపాటే జరిగిందనే వాదనలు ఉన్నాయి.దీనితో విసుగు దెంచారు. అయిని నేటికి పార్టిలో ఉన్నారు,జగన్ కోసం తాను వైసిపిలో కొనసాగుతున్నాననే సంకేతాలు పంపినట్లు చెబుతున్న తరుణంలో రాజకీయ శత్రువులు ఇద్దరు గురువారము కలువడము పెద్ద చర్చ సాగుతోంది. అదేమంటే మల్కిరెడ్డికి శిల్పా న్యాయం చేయలేదనే వాదన.అలాగే ఉప ఎన్నికల్లో, తిరిగి 2019 సాదారణ ఎని ్నకలో తన ఓటమి చెందాలని ప్రయత్నము చేసిన వ్యక్తి మల్కిరెడ్డి రాజగోపాల రెడ్డి కలిపి అందరికీ షాక్ ఇచ్చారు భూమా మరి వారిద్దరి మధ్య ఏమి జరిగిందనే అ తిరుమలేశ్వరుకే ఎరుక?

# నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఆర్డీవో రామలక్ష్మి

**పత్తికొండ, డిసెంబర్28, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణ సమీపంలోని ఆదోని రోడ్డులో గల పత్తికొండ ఈరన్న స్వామి ఆవరణంలో శ్రీ లక్ష్మివెంకటేశ్వర కళ్యాణ మండపాన్ని పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుభకార్యాలు,పుట్టిన రోజు వేడుకలు,ఇతర ఇతర కార్యక్రమాలకు ఈ కళ్యాణమండపం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు.ఇటీవల కాలంలో ఈరన్నస్వామి దగ్గర కళ్యాణ మండపం దాతలు సుధాకర్‌రెడ్డి,కూరగాయల తిమ్మారెడ్డిలు నిర్మించి ఇచ్చారని ఈ కళ్యాణ మండపంలో శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని ఆమె తెలియజేశారు.కళ్యాణ మండపంలో నిర్వహించుకున్న కార్యక్రమాలకు వచ్చే ఆదాయాన్ని ఈరన్నస్వామి అభివృద్ధికి వినియోగించడం సంతోషించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌కో చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

**కోటపాడు(కొలిమిగుండ్ల), డిసెంబర్28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామంలో గత కొద్ది రోజులుగా ఏర్పడిన తాగునీటి సమస్యకు రామ్‌కో సిమెంట్ పరిశ్రమ వారి చొరవతో గురువారం పరిష్కారం లభించింది.గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే విద్యుత్ మోటర్ మరమ్మతుకు గురికావడంతో గ్రామంలో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.దీంతో కోటపాడు గ్రామ సర్పంచ్ సుంకమ్మ,వైఎస్సార్‌సీపీ నాయకులు మూల ఈశ్వరరెడ్డి రామ్‌కో పరిశ్రమ వారి దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు,అడ్మిన్ హెడ్ రామరాజు,జనరల్ మేనేజర్ రవికుమార్‌లు స్పందించి నూతన మోటర్,పైపులను ఏర్పాటు చేశారు.దీంతో తాగునీటి సరఫరాను గురువారం పునరుద్దరించారు.రామ్‌కో సిమెంట్ పరిశ్రమ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.2లక్షలు విలువచేసే 15హెచ్‌పీ మోటర్,ఎల క్ట్రికల్ కేబుల్,నూతన పైపులను ఏర్పాటు చేసినట్లు రామ్‌కో ప్రతినిధులు వెల్లడించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో సామాజిక బాధ్యతలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతుగా పరిశ్రమ సామాజిక బాధ్యతలో భాగంగా తప్పనిసరిగా కృషి చేస్తామని రెడ్డినాగరాజు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రామ్‌కో సిబ్బంది రామేశ్వరరెడ్డి,గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖానికి మసి పూసుకొని నిరసనకు దిగిన అంగన్‌వాడీలు

**వెల్దుర్తి, డిసెంబర్28, ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీవర్కర్లు,హెల్పర్లు చేస్తున్న సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరుకుంది.ఈ సమ్మెలో భాగంగా అంగన్‌వాడీల సంఘం నాయకులు చాందినీ,ఈదమ్మల ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ముఖానికి మసి పూసుకొని నిరసనకు దిగారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీరు తమ పట్ల ముఖానికి మసిపూసి మారెడు కాయ చేస్తున్నట్లు ఉందన్నారు.దాదాపు 200 మంది ర్యాలీగా బయలుదేరి పోస్టాఫీస్‌కు చేరుకొని సిఎం క్యాంపు కార్యాలయం అడ్రస్‌తో పోస్టుకార్డులు వ్రాసి పోస్టుమాస్టర్‌కు అందించారు.ఇప్పటికైనా ఈ పోస్టుకార్డులు చూసి తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.వీరు చేస్తున్న సమ్మె శిబిరం వద్దకు యుటిఎఫ్ నాయకులు శంకరయ్య,నాగేంద్రయ్య,విజయ్‌కుమార్‌లు చేరుకొని సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీల సంఘం నాయకులు చాందినీ,ఈదమ్మ,రేణుక,రామలక్ష్మీ,సుజాత,జయలక్ష్మీ,సావిత్రి,షబానా,హబీబా,సమీనా పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలం(ప్రాజెక్టు, డిసెంబర్28, ప్రభాతవార్త :** లోక కల్యాణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయ సా ్వమివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స ్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య ప్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ దినోత్సవ వేడుకలు

**ఆదోనిలీగల్, డిసెంబర్28, ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీని స్థాపించి 138 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఫార్మేషన్ డే వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆదోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీని స్థాపించి 138 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రాజకీయపార్టీ దేశంలో ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో పని చేయాలంటే భారతదేశం కోసం పనిచేసినట్లేనని చెప్పారు. భారతదేశంలో జీవిస్తున్న అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని, ప్రజలందరూ గమనించి 2024లో తిరిగి భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎంఎండీ నూర్ మాట్లాడుతూ 1885లో 72 మంది సమక్షంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలో ఎన్నో లక్షల మంది నాయకులు, కార్యకర్తలను దేశానికి అందించిన పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.తాయన్న, జిల్లా మైనార్టీ కార్యదర్శులు హుసేన్‌బాషాబేగ్, ఆదోని పట్టణ మైనార్టీ చైర్మన్ మహ్మద్‌రఫిక్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు నెట్టేకల్ హనుమంతు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కపటిస్వామి, మండల కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ ఖలందర్, అమరావతి రామకృష్ణ, 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మహ్మద్, నాగేంద్ర, జి.అసదుల్లా, నిజాం, నెట్టేకల్ నాగరాజు, పెద్దతుంబళం మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# కనులపండుగగా పాలమర్రిలో శ్రీసుంకులాపరమేశ్వరి అలయ, విగ్రహప్రతిష్ఠాకార్యక్రమం

**పగిడ్యాల, డిశంబరు 28, ప్రభాతవార్త :** పగిడ్యాలగ్రామపంచాయతీ పరిధిలోని కొత్త పాలమర్రి గ్రామంలో గురువారం శ్రీసుంకులా పరమేశ్వరి నూతన ఆలయ ప్రతిష్ఠ,విగ్రహప్రతిష్మ, లింగమయ్య విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. పురోహితతులతో మంగళవారం ప్రారంభమైన ప్రత్యేక పూజా కార్యక్రమాలు బుధవారం అనంతరం గురువారంతో ముగిసాయి. గురువారంం ఉదయం ప్రాతంకలపూజ ,పునర్వస్సు,నక్షత్ర యుక్త మకరలగ్నశుభపుష ్కరం, ఉదయం 8.45నిముషాలకు యత్రప్రతిష్ఠ ,విగ్రహప్రతిష్ఠ,ప్రాణప్రతిష్ఠ, బింబక ళాన్యాసం, కూశ్మండఛేదనం, కక్షాగ్నిజ్వాల, దర్శనం మంగళహారతి, బలిదానం మహాపూర్ణాహుతి,కలశోదకయజమాన మార్జనం తీర్థప్రసాదవినియోగము అనంతరం ఆలయ ప్రతిష్ఠ,విగ్రహప్రతిష్ఠ,ధ్వజస్తంభప్రతిష్ఠ అనంతరం లింగమయ్య విగ్రహప్రతిష్ఠ కార్యక్రము అత్యతవైభవంగా కనుల పడంగగా జరిగింది.గ్రామప్రజలు శ్రీసుంకులా పరమేశ్వరి, లింగమయ్యలను దర్శింసుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ ప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ,లింగమయ్య ప్రతిష్ఠకార్యక్రమం అనంతరం అన్నధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బత్తుల మురళయ్య,బత్తుల వెంకటయ్య, ధర్మకర్తలు వెంకటస్వామి, బలిజ మల్లయ్య గ్రామ ప్రజలు అత్యతిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా కారు పార్కింగ్

**మద్దికెర, డిసెంబరు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కర్నూలు,అనంతపురం జిల్లాల సరిహద్దు ప్రాంతంలో గత వారం రోజుల నుండి టిఎస్12ఈక్యూ5643టాటా ఇండికా కారు అనుమానస్పదంగా నిలిచి ఉండడంతో అటు..ఇటు..వెళ్లే ప్రయాణికులు అందులో ఏమి దాగివుంది..ప్రమాదం ఏమైనా జరిగిందా..అని పరిశీలించి వెళ్లడం జరుగుతుంది. స్థానిక పోలీస్ సిబ్బంది,ఇతర అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలువురు ప్రయాణికులు ఇక్కడున్నటువంటి కారుపై అనుమానస్పదంగా పరిశీలించడం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కారు ఎవరిది ఎక్కడి నుండి వచ్చింది ఇన్ని రోజులు ఎందుకు ఇక్కడ ఉన్నది అందులో ఏమి దాగివుంది ఇన్ని రోజులైనా ఎవరూ పట్టించుకోకపోవడం ఏమిటి అని పరిశీలించకపోవడంలో అంతర్యం ఏమి దాగి ఉందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మండల పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా జిల్లా బార్డర్‌లో ఉన్నటువంటి కారు ఎందుకు ఆగింది ఇతర రాష్ట్రాల కారు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తెదేపా తోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**కొత్తపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త :** తెదేపా తోనే గ్రామాభివృద్ధి సాధ్యమని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జయసూర్య అన్నారు.గురువారం నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలోని కొక్కెరంచ గ్రామంలో తెదేపా మండల అధ్యక్షులు నారపురెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,తెదేపా మెనీఫెస్టోను,వైసిపి వైఫల్యాలతో సామాన్యులు ఎదుర్కొంటున్న ఇబ్బ ందులను వివరించారు.తెదేపా అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చి సామాన్య కుటుంబాలకు భరోసాను ఇస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే రాబోవు ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, క్లస్టర్‌ఇంచార్జ్ లింగస్వామి గౌడు,బూత్ ఇంచార్జ్‌లు లక్ష్మన్నగౌడ్, చిన్నస్వాములు తెదేపా నాయకులు లింగస్వామి,రమణారెడ్డి, జమీర్,అంజి,బాబు, సుమన్,మదు,మల్లయ్య,శ్రీరాజ్, సుంకన్న,విష్ణు,మౌలాలి,రాజు,ఇమనియల్,రామక్రిష్ణ,నాగశేషులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలు సక్సెస్ చేయండి - జేసీ ఎన్.మౌర్య

**కర్నూలు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, చేయూత, ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, కోడుమూరు ఎమ్మెల్యే డా.సుధాకర్, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డిఆర్డిఎ పిడి సలీమ్ బాషా, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ పథకాల కింద నిర్వహించే కార్యక్రమల కోసం ముందుగానే షెడ్యూల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ని రూపొందించుకోవాలని, ఆయా కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎక్కడ పొరపాట్లు జరగకూడదని జేసీ అధికారులను ఆదేశించారు..



# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కొత్తపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యంఅని నందికొట్కూర్ నియోజ కవర్గం ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ అన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని గుమ్మడాపురం గ్రామంలో గ్రామ సర్పంచి నక్క విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేసు దని,వైద్యరంగంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకవచ్చారన్నారు.ప్రజలకు పైసా ఖర్చులేకుండ అన్ని రకాల పరీక్షలు,మందులు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఆరోగ్య శ్రీ కార్డులు పేదలపాలిట వరం అన్నారు. ఆరోగ్య శ్రీ పెదలు అప్పులపాలు కాకుడదనే ఉద్దేశంతో మరింత చేరువయ్యేల వైద్యఖర్చులకోసం రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెంచారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యులు సోముల సుధాకర్ రెడ్డి,తాసిలా ్దర్ చంద్రశేఖర్ నాయక్,ఎంపీడీవో మేరి,వైద్యులు విజయేంద్రకుమార్ మండల వైకాపా నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పేదలకు ఇళ్ళస్థలాలు ఇస్తే ఇంత అసుయనా?

**నంద్యాల క్రైం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** నిరుపేదలకు ఇళ్ళస్థలాలు ఇస్తే టిడిపి నాయకులకు ఇంత అసుయనా అని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ప్రభుత ్వం పేదల కోసం గూడు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని తెదేపా నాయకులు ఐదు సంవత ్సరాల పాలనలో పేదలకు గూడుకల్పించడంలో విఫలమయ్యారని ఎమ్మెల్యే ఆరోపించారు. గురువారం 20వ వార్డులో సాయంత్రం గడప గడపకు మనప్రభుత ్వం వార్డు కౌన్సిలర్ అధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ అప్యాయత ఆయన దక్కింది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలను వివరిస్తు ముందుకు సాగారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు వచ్చినతీరును తెలుసుకొని కొత్త ఒరవడికి రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. టిడిపి నాయకులు వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న ఇళ్ళస్థలాలపై కోర్టులకు వెళ్లి అడ్డుపడ్డారని ఇప్పుడు ఎన్నికలు రావడంతో మేం కూడ సంక్షేమ పథకాలు ఇస్తామంటూ అపద్దపు హామిలు గుప్పిస్తున్నారన్నారు. తెలుగుదేశం నాయకులు చేసిన పాపాలను ప్రజలు గుర్తుపెట్టుకున్నారని వచ్చే ఎన్నికల్లో మరోసారి టిడిపి పతనం తప్పదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, డా.శశికళారెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రఘురాంరెడ్డి, రమణారెడ్డి, గోవిందరెడ్డి, అజయ్, సాయి, డిష్ రమణ, పార్థుడు, జలీల్, మధు, శంకర్, శ్రీను, మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకు మద్దతు హమాలీల యూనియన్



**బేతంచెర్ల, డిసెంబర్28, ప్రభాతవార్త:** అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కొనసాగిస్తున్న సమ్మెకు బజారు హమాలీల యూనియన్ నాయకులు దబ్బాల హుస్సేన్, చాకలి రాముడుతోపాటు పలువురు హమాలీలు గురువారం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు, పేదల చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు గర్బిణీ, బాలింతలకు అన్ని రకాలుగా సేవలు అందించే అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో కార్మికులు, పేద కుటుంబాల్లోని చిన్నారులు, గర్బిణీలు, బాలింతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కడు పేదరికంలో ఉన్నా కుటుంబాలకు అంగన్‌వాడీ సెంటర్లల్లో అందించే పోషకాహారాలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయని అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెలో ఉండడం వల్ల వాటిని సరైన మోతాదులో, సరైన సమయానికి అందించేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమంలో తాము భాగస్వాములవుతామని హెచ్చరించారు. అలాగే ముఖ్యమంత్రికి పోస్టుకార్డు ద్వారా నిరసన తెలుపుతూ 150 పోస్టుకార్డులను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయు నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు, వై.యల్లయ్య, సంజీవనాయుడు, మధుశేఖర్, అంగన్‌వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేంతవరకు నిరసన ఆగదు



**కొలిమిగుండ్ల, డిసెంబర్28, ప్రభాతవార్త:** ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేంతవరకు తమ పోరాటం ఆగదని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు పద్మావతి, భాగ్యలక్ష్మి, శ్రీదేవి, రేణుకలు హెచ్చరించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ సమస్యల పై పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. తమ ప్రధాన డిమాండ్లను పోస్టుకార్డుల పై రాసి వాటిని చూపుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోస్టుకార్డులు ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. గత 17 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రోడ్లపైకి వచ్చి నిరసనలు కొనసాగిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం తీవ్ర ఆక్షేపణీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు దావీదు, అంగన్‌వాడీ వర్కర్స్ త్రివేణి, అనిత, ప్రభావతి, లీలావతి, వసుంధర, సరస్వతి పాల్గొన్నారు.

## 17వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె



**ఆదోనిలీగల్, డిసెంబర్28, ప్రభాతవార్త;** వేతనాలు పెంచాలని, ఉద్యోగభద్రత కల్పించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరుకుంది. ఆదోని పట్టణంలో అంగన్‌వాడీలు పోస్టుకార్డులతో నిరసన ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కె.లింగన్న, సీఐటీయూ పట్టణ అధ్యక్షులు తిప్పన్న మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, కనీస వేతనాలు పెంపుదల చేయాలని, ఆరు నెలల నుంచి బకాయిపడ్డ అంగన్‌వాడీ సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల కోసం నాలుగున్నర సంవత్సరాలుగా విజ్ఞాపన పత్రాలు అందజేయడం, శాంతియుత నిరసనలు, ధర్నాలు అనేక రూపాల్లో హక్కుల కోసం పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఆయాల పదోన్నతులు, వయో పరిమితి 50 సంవత్సరాలు పెంపుదల, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి ప్రమోషన్లు కల్పించడం, మెడికల్ లీవ్‌లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సహ కార్యదర్శి లక్ష్మన్న, సీఐటీయూ మండలఅధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, ఏఐటీయూసీ పట్టణ నాయకులు టి.వీరేష్, విజయ్, అంగన్‌వాడీ వర్కర్లు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ఎస్టీ సాధన మహా పాదయాత్రకు వడ్డే ఓబన్నసేవాసమితి మద్దతు



**గడివేముల, డిసెంబర్28, ప్రభాతవార్త;** గత నెల 22వ తేదీన వడ్డెర ఎస్టీ సాధన కోసం తిరుపతి జిల్లా అలిపిరి వెంకటేశ్వరస్వామి సన్నిధి నుంచి విజయవాడ కనకదుర్గమ్మ వరకు మహా పాదయాత్ర కొనసాగిస్తున్న వడ్డెర అమరనాథ్‌కి, వారి బృందానికి గురువారం మంగళగిరి నియోజకవర్గం నుంచి పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా అఖిల భారత వడ్డే ఓబన్న సేవా సమితి (ఏబీఓఎస్ఎస్) మద్దతు తెలిపారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు వడ్డే బీవీయన్ రాజు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా వెనకబడి మారుమూల ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నామన్నారు. అప్పటి ప్రభుత్వాలు వడ్డెర్లను క్రిమినల్ ట్రైబ్స్‌గా గుర్తించి క్రిమినల్ ట్రైబ్స్‌లో ఉన్న యానాది, ఎరుకల మొదలైన కులాలను 1952లో ఎస్టీలో చేర్చారని, వడ్డెర్లను బీసీ-ఏలో కలిపారన్నారు. అన్ని బీసీ కులాల కంటే అతయంత వెనకబడి విద్య, రాజకీయ, ఆర్థికంగా, రిజర్వేషన్లు లేక నష్టపోయారన్నారు. కొన్ని రాష్ట్రాల్లో వడ్డెర్లు ఎస్టీ జాబితాలో ఉన్నారు కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం బీసీలుగా గుర్తించబడ్డారన్నారు. గత కొన్ని ప్రభుత్వాలు కమిటీలు వేసి హామీలు ఇచ్చినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. వెనకబడి ఉన్న తాము ఎస్టీలో చేర్చటమే అన్నిటికీ సమాధానం అని జనరల్ సెక్రటరీ వడ్డె చిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఓఎస్ఎస్ జనరల్ సెక్రటరీ పలుకూరు శివకృష్ణ, నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు శివమణి, టౌన్ ప్రెసిడెంట్‌వడ్డె సురేష్, సీనియర్ వడ్డెర నాయకులు వడ్డె నడిపి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వేగవంతంగా డ్రైనేజీ నిర్మాణం



**చాగలమర్రి, డిసెంబర్28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలో లాల్ స్వామి దర్గా సమీపం నుండి చిన్నమ కానం వరకు జరుగుతున్న డ్రైనేజీ రోడ్డు పనులను ఉపమండల అధ్యక్షులు ముల్లా మహమ్మద్ రఫీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త, చక్రంబీడీ అధినేత ముల్లా మహమ్మద్ షబ్బీర్‌లు గురువారం పరిశీలించారు. ఒకటవ సచివాలయం పరిధిలోని రెండవ వార్డులో రూ.20లక్షల గడప గడప నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను చేపట్టడం జరిగింది. ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి రెండవ వార్డులో ఇంటింటికి పర్యటించినప్పుడు ఆ వార్డు సభ్యులు డ్రైనేజీ రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే స్పందించి గడప గడపలో రూ.20లక్షల నిధులు కేటాయించి రోడ్డు, డ్రైనేజీ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించడంతో రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగింది. రోడ్డు, డ్రైనేజీ పనులు వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ పనులు పూర్తయితే ఆ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉంటుందన్నారు. లాల్‌స్వామి ఊరేగింపు కూడా ఈ రహదారిలోనే వెళ్లాల్సి ఉండడంతో పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

## విద్యుత్ స్థంభాన్ని మార్చండి సారూ



**రచ్చుమర్రి(మంత్రాలయం), డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మా కాలనీలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని మార్చి నూతన స్థంభాన్ని ఏర్పాటు చేయాలని మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ ఎస్సి కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు. ఎస్సి కాలనీలో గతకొన్ని సం.లుగా విద్యుత్ స్థంభం ప్రమాదకరంగా ఉందన్నారు. విద్యుత్ స్థంభం పూర్తిగా పెచ్చులూడిపోయి స్థంభంలో ఉన్న ఇనుప కడ్డీలు బయటకు కనిపిస్తున్నాయి. ఈ విద్యుత్ స్థంభంతో కొంతమంది సైతం విద్యుత్ షాక్‌కు గురైనట్లు కాలనీ వాసులు తెలిపారు. గతంలో విద్యుత్ స్థంభం మార్చాలని ఎంఎల్ఏ, విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తెలిపినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని రెండు సచివాలయాల పరిధిలో ప్రభుత్వం సుమారు 86 నూతన విద్యుత్ స్థంభాలను మంజూరు చేసినట్లు తెలిసింది. అయినా కూడా అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ స్థంభం మార్చలేదన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ గ్రామంలో పర్యటించిన సమయంలో ఈ విద్యుత్ స్థంభాన్ని మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. అయితే నాటినుండి నేటివరకు అధికారులు మాత్రం విఉద్యత్ స్థంభాన్ని మార్చకుండా కాలాయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మరమ్మతులకు గురయిన విద్యుత్ స్థంభాన్ని మార్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మిక ఉద్యోగులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టిడిపి నాయకులు బాచ్చాపురం శేఖర్‌రెడ్డి, సిఐటియు ఆళ్లగడ్డ తాలూక నాయకులు రమేష్‌బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కారా ్యలయం వద్ద నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు అసెంబ్లీలో, పాదయాత్రలో మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరిని మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పర్మనెంట్‌చేస్తామన్నారని అన్నారు. అలాగే సమాన పనికి సమానవేతనం చెల్లిస్తామని పర్మనెంట్ సిబ్బందికి సిపిఎస్‌ను రద్దుచేస్తామని హామి ఇచ్చారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చి ఐదు సంవత ్సరాలు పూర్తికావస్తున ్న ఆయన ఇచ్చిన హామిలు నేటికి అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మి కులకు ఇచ్చిన హామిలను వెంటనే నేరవేర్చాలని వారు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో సమ్మెలను ఉధృతం చేసి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సాల్మాన్, ప్రసాద్, ఓబులేసు, జీవమ్మ, సువర్ణ, సరోజమ్మ, ఆంజనేయులు, చిన్నసుబ్బరాయుడు, ఆర్ కృపానందం, నరసరాముడు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వమానవాళి శాంతి కోసమే ఓం శాంతి..

**:-ఓం శాంతి ధ్యాన కేంద్రానికి భూమిపూజ..**



**కోసిగి, డిసెంబరు 28, ప్రభాతవార్త :** విశ్వంలోని మానవ జాతి శాంతియుతంగా జీవించాలని, ఈలాంటి జన హితం కోసం ధ్యాన కేంద్రాన్ని నిర్మించడం శుభ పరిణామమని వైకాపా మండల ఇంచార్జి మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. గురువారం కోసిగిలోని నాడిగేని వీధి సమీపంలో కొత్త కాలని యందు ఓం శాంతి సంస్థ ఆధ్వర్యంలో ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ఆదోని బ్రహ్మకుమారీ నిర్మలక్క అధ్యక్షతన నూతన భవన నిర్మాణానికి భూమి నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మురళీమోహన్‌రెడ్డితో పాటు ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, హాజరయ్యారు.. అనంతరం మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నేటి ప్రపంచంలో మనిషి జీవన విధానం ఉరుకులు పరుగులతో కూడిన జీవితమని, ఈ జీవితానికి కాస్తా మనశాంతి లభించినప్పుడే జీవితం సార్థకమవుతుందన్నారు.. అయితే ప్రతి వస్తువులో, ప్రతి జీవిలో దేవుడు ఉన్నాడని, ఇందు కోసం నిత్యం దేవుడి సన్నిధిని వెదకాలని కోరారు.. కాగా ఈలాంటి మారమూల ప్రాంతంలో జన జాగృతి హితం సందేశం కోసం ఏర్పాటు చేస్తున్న ఓం శాంతి ధ్యాన కేంద్రంతో ప్రజల్లో శాంతి నెలకుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.. ముఖ్యంగా ఎంత కాలం జీవించాము అని కాదు కానీ ఎంత మేరకు మనశాంతితో జీవించామనేది ముఖ్యమని సూచించారు.. అనంతరం బ్రహ్మకుమారీ నిర్మలక్క మాట్లాడుతూ కోసిగిలాంటి ప్రాంతంలో ధ్యాన కేంద్రంను ఏర్పాటు చేసేందుకు అందరు సహకరించినందుకు ధన్యవాదాలన్నారు.. ఈ ధ్యాన కేంద్రం భూమి పూజ కోసం రాజస్థాన్‌లోని మౌంట్ అబూ నుండి మట్టిని తీసుకొచ్చి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.. అనంతరం నిర్మలక్కకు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున మురళీమోహన్‌రెడ్డి శాలువతో, పూలమాలతో సన్మానించారు.. అంతేకాక వచ్చిన ముఖ్య అతిధులకు ఓం శాంతి తరుపున సన్మానాలు చేసారు.. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు కౌతాళం అమృతేశ్వరీ, ఆలూరు లక్ష్మి, పత్తికొండ శ్రీలక్ష్మి, కోసిగి బ్రహ్మ కుమారీ కృష్ణవేణి, నాయకులు ఉరుకుంద ఈరన్న ట్రస్ట్‌బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు, నాడిగేని నరసింహులు, చింతకుంట ఈరన్న, వందగల్లు కాల్వ లక్ష్మన్న, ఆయా ధ్యాన కే ంద్రాల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీలు నిర్వహిస్తున్న బాధ్యతలు కన్నతల్లులకన్నా మిన్న



**పగిడ్యాల, డిశంబరు 28, ప్రభాతవార్త :** అంగన్వాడీలు నిర్వహిస్తున్న బాధ్యతలు కన్నతల్లులకన్నా మిన్నగా చేస్తున్నారనీ జిల్లా మాజీ ఆలయాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బొగ్గుల శివారెడ్డి అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనుబంధమైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి ఆద్వర్యంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నాటికి 17రోజులకు చేరుకుంది. నివరదిక దీక్షను కొనసాగిస్తున్న అంగన్వాడిలకు బొగ్గుల శివారెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించేవరకు వారు చేపట్టబోయే అందోళన నిరసనకార్యాక్రమాలకు తమ సంపూర్ణమద్దతు వుంటుందనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి తెలిపారు. ఈ సందరస్బంగా అంగన్వాడీలు అండ్ హెల్పర్స్ పొర్లదండాలతో తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాల్లు కుర్షిద్‌బీ, సాజిదాబేగం, రాములమ్మ, ప్రభావతమ్మ, అంగనా ్వడివర క్రర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

**వికసితభారత్ సంకల్పయాత్ర కోఆర్డినేటర్‌కు వినతిపత్రం సమర్పించిన అంగన్వాడీలు :** తమ సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి అద్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వికసితభారత్ సంకల్పయాత్ర కోఆర్డినేటర్ చింతా నాగేశ్వరరావు, ఎంపిపిమండ్ల మల్లేశ్వరి, జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిడిఓ బివి.రమణకు వినతిపత్రం సమర్పించారు. సమస్యను సంబంధిత వారిదృష్టికితీసుకెళ్తామనీ పరిష్కరించేందుకుగాను తమవంతు కృషిచేస్తామనీ వికసితభారత్ సంకల్పయాత్ర కోఆర్డినేటర్ చింతా నాగేశ్వరరావు తెలిపారు.

## ఆరోపణలు కాదు..నిజాలు నిరూపించండి..!



**మద్దికెర, డిసెంబరు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో సాయినగర్ నందు ప్రజలకు ఉచితంగా నీటి సదుపాయం కల్పిస్తుంటే వసూలు పర్వం కొనసాగిస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేయడం సమంజసం కాదని మండల జడ్‌పిటిసి సభ్యుడు మురళీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిలు నియోజకవర్గం, మండలాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేవిధంగా, ప్రతిఒక్కరికి లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వ పథకాలు ఉండడం వల్ల వచ్చే ఎన్నికల్లో తెదేపా ఎలాగో గెలవలేదనే ఉద్దేశ్యంతోనే ఈ ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిజాలను నిర్భయంగా తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ఉందన్నారు. అందులో మరింత సమాచారాన్ని తెలుసుకోవచ్చని వారికి హితవు పలికారు.

## కప్పట్రాళ్ల దత్తపుత్రుడు ఆకె రవికృష్ణ ఐపిఎస్‌కి ఐజిగా ప్రమోషన్



**దేవనకొండ, డిసెంబరు 28, ప్రభాతవార్త :** కప్పట్రాళ్ల గ్రామంలోని తానా శ్రీ శక్తి భవనంలో సే ట్రీస్ ఆద్వర్యంలో కర్నూలు జిల్లా మాజీ ఎస్పీ కప్పట్రాళ్ల దత్తపుత్రుడు ఆకె రవికృష్ణ ఐపిఎస్ అధికారికి రాష్ట్ర ప్రభుత్వం ఐజిగా ప్రమోషన్ ఇచ్చినందుకు గాను గురువారం గ్రామ ప్రజలు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా మండల వైసిపి కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున పాల్గొని మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారన్నారు. నేడు ఈ గ్రామం అభివృద్ధి బాటలో నడుస్తుందంటే ఆయన ద్వారానే జరిగిందన్నారు. గ్రామప్రజల మనసులో ఆయన స్థానం ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందన్నారు. ఆయన భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. గ్రామంలోని రైతులకు సేట్రీస్ ద్వారా పండ్ల మొక్కలు నాటిస్తున్నారన్నారు. రాబోయే కాలంలో మా గ్రామం హార్టికల్చర్ హబ్‌గా మారబోతుందన్నారు. ఒకప్పుడు మా గ్రామం నుంచి వలసలు వెళ్లేవారని ప్రస్తుతం మా గ్రామానికి అనేకమంది వచ్చి పనులు చేసుకుంటున్నారన్నారు. ఈ అభివృద్ధికి కారణభూతుడు మా గ్రామ దత్త పుత్రుడు ఆకె రవికృష్ణ ఐపిఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ నారాయణ, రిసోర్స్ పర్సన్ చింతమాను రవికుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ సుధాకర్, చింపిరన్న, పెద్ద లింగన్న, వీరేంద్ర, మురళీమోహన పాల్గొన్నారు.

## కోడుమూరు ఏపి మోడల్ స్కూల్‌లో ఆకతాయిల ఆగడాలు అరికట్టండి



**కర్నూలు రూరల్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** కోడుమూరులోని ఏపి మోడల్ స్కూల్‌లో ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని బిజెపి పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ గురువారం ఏపి మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ వీలైనంత త్వరగా ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా మీసాల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఏపి మోడల్ స్కూల్‌కు ప్రహారీగోడ లేనందున స్కూల్ ఆవరణలో ఆకతాయిలు విచ్చలవిడిగా ప్రవేశించి విద్యార్థినీలను వేధిస్తున్నారన్నారు. ఈ మద్యకాలంలో ఈ మోడల్ స్కూల్ నందు జరిగిన ప్రేమ వ్యవహారాలు కూడా కోడుమూరు పట్టణంలో చర్చనీయాంశమయ్యాయని అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమస్య పరిష్కారం కొరకు ఎమ్మెల్యే సుధాకర్, మండల ఎంఈఓను సమస్యను పరిష్కరించాలని స్కూల్ ఆవరణలోనే స్థానిక నాయకులతో 3గంటల పాటు నిరసన చేపట్టారు. విద్యార్థినీల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్కూల్ ఆవరణలో చర్యలు చేపట్టకపోతే ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సురేంద్ర, దుర్గా ప్రసన్న, గూడూరు మండల అధ్యక్షులు బట్టు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నీలప్ప, మహేష్, సునీలు, చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యువజన అధ్యక్షుడికి సన్మానం



**చాగలమర్రి, డిసెంబర్28, ప్రభాతవార్త:** చాగలమర్రి మండల వైఎస్సార్‌సీపీ యువజన అధ్యక్షులు, వార్డు మెంబర్ పెయింటర్ మాబు షరీఫ్‌ను నంద్యాల జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్ షేక్ బాబులాల్ యువజన ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముల్లా ఖాదర్ బాషా, వలీసా గారి మహమ్మద్, ఎమిని కదిర్, సయ్యద్ బాషా, పెయింటర్ రజాక్, బబ్లు, ఇస్మాయిల్, బావుద్దీన్, జమాల్, కొత్తపల్లె మాబుసున్నా, సచివాలయ కన్వీనర్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించే పార్టీకే రజక సంఘాల మద్దతు



**హొళగుంద, డిసెంబరు 28, ప్రభాతవార్త** రజకుల సమస్యను పరిష్కరించే పార్టీకే రజక సంఘాల మద్దతు ఉంటుందని రజక సంఘం తాలుక ఉపాధ్యక్షులు రజక రామలింగ, తాలుక ప్రధాన కార్యదర్శి రజక మహేష్, కార్యవర్గ సభ్యులు రజక పులిగన్నలు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు రజకుల అభివృద్ది పాల్పడలేదని ఎన్నికల సమయంలో రజకులను కరివేపాకులా వాడుకుని వదిలేస్తున్నారని కావున 2024లో రాష్ట్రంలో ఉండే రజకులందరు ఏకతాటిపైకి వచ్చి రజకుల సమస్యను పరిష్కరించే పార్టీకే మద్దతు తెలుపుతామన్నారు. బిసి జనాభాలో రెండవ స్థానంలో ఉన్న రజకులను ఎన్నికల సమయంలో రజకుల దోబిగాట్లు మరియు స్థలాలు మరియు ఎస్‌సి జాబితాలో చేరుస్తామని మాయమాటలు చెప్పి ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని వదిలేస్తున్నారన్నారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని అలాగే సమస్యలపై దృష్టి సారించి నాలుగు ఎమ్మెల్యే, రెండు ఎంపి స్థానాలు కేటాయించే పార్టీకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## పోష్టు కార్డుల ద్వారా అంగన్వాడీలు ముఖ్యమంత్రికి మొర



**నందికొట్కూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని పోష్టుకార్డుల ద్వారా తమ మొరను తెలిపారు. గురువారం 17వ రోజు సమ్మెలో భాగంగా స్థానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం పోష్టాఫీసు వద్దకు ర్యాలీగా బయలుదేరి అక్కడ పోష్టులపై తమ సమస్యలు పరిష్కారించాలని రాసి పోష్టు చేశారు. ఈ సంధర్భంగా సిఐటియు నాయకులు, గగోపాలక్రిష్ణ, అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు మధార్‌బీ మాట్లాడుతు అంగన్వాడీ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26వేలు చేయాలని శాంతియుతంగా 17 రోజులుగా సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని, వైకాపా అధికారం చేపట్టాక కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచిందని వారు విమర్శించారు. రాష్ట్ర మంత్రి, సలహాదారుడు సజ్జల చర్చలకు పిలిచి అవమానించడం సిగ్గుచేటని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని కోరుతన్నా ప్రభుత్వం స్పంధించడంలేదని ప్రభుత్వం పట్టించుకోక పోతే సమ్మెను ఉదృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్కమ్మ, శాంతకుమారి, రాజేశ్వరీ, చంద్రకళ, వెంకటమ్మ, ఉమాదేవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**ఆలూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి, ఏపి అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ తాలుక కార్యదర్శి జయశ్రీలు అన్నారు. గురువారం పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని 17వరోజు సమ్మెలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ సాక్షిగా రోడ్డుపైన కూర్చొని తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడుగుతున్నాము ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షాకీర్, కృష్ణ, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల ్పర్స్ యూనియన్ నాయకులు భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, పుష్పావతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌ను సందర్శించిన బిజెపి నాయకులు



**ఆస్పరి, డిసెంబరు 28, ప్రభాతవార్త :** బిజెపి ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో బిసి హాస్టల్‌ను బిజెపి నాయకులు గురువారం సందర్శించారు. హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో నీటి సమస్య ఇబ్బందిగా ఉందని విద్యార్థులు చెప్పడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడిన తర్వాత హాస్టల్ వార్డెన్‌తో ఫోన్ ద్వారా నీటి సమస్య ఉందని చెప్పడంతో త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తామని వార్డెన్ హామీ ఇవ్వడం జరిగిందని ఓబిసి మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కలిగిరి నారాయణ, ఓబిసి జిల్లా ప్రోగ్రాం కోకన్వీనర్ గోవిందరాజులు స్వామి, బిజెపి సీనియర్ నాయకులు పులి కరుణాకర్‌లు తెలిపారు.

## ఆంగ్లేయులను ఎదిరించిన దరిశి చెంచయ్య సేవలను గుర్తించాలి - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త:** భారతదేశం నుంచి ఆంగ్లేయులను తరిమికొట్టేం దుకు దరిశి చెంచయ్య చేసిన పోరాటాలను, సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి కోరారు. పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్‌లో గల మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆధ్వర్యంలో గదర్ వీరుడు దరిశి చెంచయ్య జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దరిశి చెంచయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ దరిశి చెంచయ్య ఆంధ్ర రాష్ట్రానికి చెందినవారు కావడం మనందరికి గర్వకారణమన్నారు. ఆయన ప్రకాశం జిల్లా కనిగిరిలో సామాన్య ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన వెంకటసుబ్బయ్య, లక్ష్మమ్మ దంపతులకు 1890 డిసెంబర్ 28వ తేదిన జన్మించడం జరిగిందన్నారు. మన దేశం నుంచి ఆంగ్లేయులను తరిమికొట్టేందుకు 1913లో చెంచయ్యతోపాటు మొత్తం పది మంది కలిసి విప్లవ పార్టీ గదర్‌ను స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించిన ఆంగ్లేయులకు ఎదురొడ్డిన ధీశాలి దరిశి చెంచయ్య అని కొనియాడారు. ఆంగ్లేయుల పై పోరాట క్రమంలో 1915లో చెంచయ్య పై యుద్ధ నేరాలు మోపారని, కోల్‌కత్తా, లాహోర్, ఢిల్లీ, రంగూన్, చెన్నై తదితర జైళ్లల్లో రాజకీయ ఖైదీగా ఆయన ఎంతో కఠిన శిక్షలు అనుభవించడం జరిగిందన్నారు. అదే విధంగా 1919లో జైలు నుంచి విడుదలై స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొనేవారన్నారు. దక్షిణ భారతదేశంలోని తొలి రాజకీయ ఖైదీ దరిశి చెంచయ్య అన్నారు. సంఘసంస్కరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడంతోపాటు బాల్యవివాహాలను అడ్డుకునా ్నరన్నారు. కులవివక్ష పై పోరాడి స్వయంగా కులాంతర వివాహం చేసుకున్నారన్నారు. చివరకు తగిన గుర్తింపులేకుండానే 1964 డిసెంబర్ 30న చెంచయ్య కన్నుమూయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దరిశి చెంచయ్య సేవలను గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించాలని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దరిశి చెంచయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీసీ రాజారెడ్డి ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలు



**కౌతాళంరూరల్, డిసెంబర్28, ప్రభాత వార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లఓ గురువారం మూడో రోజు కూడా ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలు కొనసాగాయి. ఖోఖో, కబడ్డీ క్రీడలను నిర్వమించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథులుగా హెచ్ఎం పెర్సి ఇమ్మానియేల్, ఎంఈఓ శోభారాణి, గ్రామ సర్పంచ్ పాల్ దినకర్, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, పీఈటీ చామంతి, కళ్యాణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.

## విద్యార్థుల వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**గోనెగండ్ల డిశంబరు 28 ప్రభాతవార్త :** విద్యార్థుల వికాసానికి ఉపాధ్యాయులు తమ కృషి చేయాలని ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు కాంప్లెక్స్ కన్వీనర్ బతకన్న ఆధ్వక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్పీలు విజయ్‌బాస్కర్, విజయ్ విద్యాబోధనలో నైపుణ్యాలను ఏలా పెంచుకోవాలో విషయాలను, మంచి బోధనకు కావాలసిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడిపి మునిగిపోయిన నావ లాంటిది -ఎమ్మెల్యే శిల్పా

**- అభివృద్ధికి శిల్పా కుటుంబం ఎనలేని కృషి**



**నంద్యాల క్రైం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మునిగిపోయిన పడవలాంటిదని ఎంతమంది కలిసి వచ్చినా ఒడ్డుకు చేర్చే పరిస్థితి లేదని కొందరు నాయకులు అదిచేస్తాం ఇదిచేస్తామని ప్రజల ముందుకు వచ్చి పిట్టదొరల ప్రగల్భాలు పలుకుతున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం 20వ వార్డులో కౌన్సిలర్ మురళీ, వార్డు ఇంచార్జ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ముందుగా ఆ వార్డు నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గడప గడపకు తిరుగుతూ లబ్దిదారులకు సంక్షమ కర పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. వార్డులో సమస్యలను అడిగితెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. నంద్యాల నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం దాదాపు 95 శాతం పూర్తి అయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను చూసి నేనున్నాను, నేనువిన్నాను, నేను చూశాను అనే నేపధ్యంలో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు చేర్చి ప్రజల్లో వెలుగు నింపారని తెలిపారు. గతంలో రెండుసార్లు మంత్రిగా ఉండి ప్రజలకు ఏమిచేశారో చెప్పాలన్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా నంద్యాలకు చెప్పుకోదగ్గ ఒక అభివృద్ధి కూడ చేయలేదనా న్నరు. 25 సంవత్సరాల రాజకీయం మొదలుపెట్టినప్పటి నుంచి శిల్పా సేవా సమితి ద్వారా ఎనో న్న సేవాకార్య క్రమాలు చేపట్టామన్నారు. అదే విధంగా సంక్షేమ అభివృద్ధికి శిల్పా కుటుంబం ఎనలేని కృషిచేసిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నంద్యాల్లో వైసీపీ ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, దేశం సుధాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు రామచంద్రుడు, ఎస్టీసెల్ జనరల్ సెక్రెటరీ సుంకన్న, శేఖర్‌బాబు, తిరుపాలు, శివయ్య, సురేంద్ర, ఉశేనమ్మ, జంబులయ్య, శ్రీనివాసులు, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, రహంతుల్లా, పార్థుడు, రెవిన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సంక్షేమము అబివృద్ధి రెండు సమానమే మాకు - కాటసాని



**అల్వకొండ(కోవెలకుంట్ల),డిశంబరు 28,ప్రభాతవార్త**
మా ప్రభుత్వంనకు సంక్షేమం,అబివృద్ధి సమానమేనని యంయల్ఏ కాటసానిరామిరెడ్డి అన్నారు. గురువారము సంజామల మండలంలోని అల్వకొండ గ్రామంలో రూ 20లక్షలతోనూతనంగా నిర్మించిన సిసి రోడ్డును అయన ప్రారంబించారు. అసంతరము అయన మాట్లాడుతూ అల్వకొండను తాను ప్రత్యేకంగా చేస్తున్నామని అబివృద్ధి అనే మనకే సాద్యమని చెప్పారు. రే 20లక్షలతో ఈ సిసిరోడ్డు వేయించామని చెప్పారు. ఈకార్యక్రమమలో ఎస్సి బాబు, రాంమోహన్‌రెడ్డి యంపిడిఓ నాగప్రవీన్‌కుమారు, ఎఈ గౌస్ సర్పంచు అందనము కూమారి, నారాయణరెడ్డి ప్రసాదరెడ్డి రమేష్‌రెడ్డి మోహన్‌రెడ్డి, బ్రదర్స్,మాజీ సర్పంచు ఖాసీం.రాజబాబు,శంఖరరెడ్డి సాయి,బాబు, తదితరు పాల్గొన్నారు.

## బాబు వస్తే మనము కళలు కన్న నవ్యాంద్ర మళ్లి ఏర్పడుతుంది-బిసి



**భీమునిపాడు,సొదరదిన్నె(కోవెలకుంట్ల),డిశంబరు 28,ప్రభాతవార్త :** మనందరము మూడు నెలల పాటు శ్రమించి బాబును గెలిపించకుంటే మనందము కళలు కన్న నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పాటు జరుగు తుందని మాజీ యంయల్ఏ బిసి జనార్దనరెడ్డి అన్నారు. బాబు ష్యూర్టి గ్యారెంటీ కార్యక్రమాలు బిసి ప్రతి రోజు విశ్రాంతి ఎరుగకుండనే ఉదయం,సాయంత్రము చేస్తున్నారు అందులో బాగంగా గురువారము కోవెలకంట్ల మండలంలోని భీమునిపాడుసాయంత్రము సొదరదిన్నె గ్రామంలో బండ్ల దస్తగిర నేతృత్వంలో గ్రామంలో పర్యటించారు. తెలుగు యువత నాయకులు పేరా శ్రీదరరెడ్డితో కలిసి చేపట్టారు. అక్కడ ఉన్న మిర్చి కూలీలతో అయన మమేకమై బాబు వస్తే మీరు ఎంతో మేలు జరుగుతుందని వివరి ంచారు అనంతరము గ్రామంలో ఇంటింటిక తిరుగుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగట్టారు. అందుకు మీరు మీపిల్లల భవిషత్తు బాగుపడాలంటే బాబు రావాలని కోరుకోవాలని చెప్పారు. బాబు వస్తే మీ పిల్లలకు బంగారు భవిషత్తు వస్తుందని చెప్పారు. మీరు కష్టపడేది మీ పిల్లల భవిషత్తు కోసమే కదా అది ఒక్క చంద్రబాబుతోనే సాద్యము అవుతుందనిచెప్పారు.మళ్లి వైసిపి మాయలో పడితే మీబ్రతుకులు అందకరము అవుతాయని చెప్పారు.ఈసందర్బముగా సొదరదిన్నె తాను శాసన సభ్యునికి లేనపుడు ఎలా ఉండేది మీకు తెలుసునని అపుడు తాను వేసినది తప్పఇప్పుడు ఎక్కడైనా ఉందా అంటు ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సుబ్బారెడ్డిపాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్బావ దినోత్సవం



**ఆదోని రూరల్,డిసెంబరు 28,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్ జ నీలకంఠప్ప మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలు, అన్ని మతాలను సమానంగా చూసి సంక్షేమ పథకాలు అందించిందన్నారు. రాబోయే జనవరి 14 నుంచి మార్చి 20వ తేదీ వరకు 6200కి.మీ మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు మా యువ నాయకుడు రాహుల్‌గాంధీ న్యాయయాత్ర ద్వారా అన్ని వర్గాలను కలిసి సమస్యలను తెలుసుకుని న్యాయయాత్ర కొనసాగిస్తారన్నారు. రాబోయే 2024ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సాయినాథ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్,ఐఎన్‌టియుసి నాయకులు జయరాం,రామన్నయాదవ్, మద్దిలేటి,మాణిక్యరాజు,మోహన్‌రెడ్డి,మైనార్టీ నాయకులు నిస్సార్, ఇర్ఫాన్,అహ్మద్,ఫరూక్,శీలం సోమనాథ్,సుంకన్న,ఎం రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం ; సెబ్ సీఐ

**- 10 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం**



**ఆదోనిటౌన్, డిసెంబర్28, ప్రభాతవార్త;** ఎప్పటికప్పుడు కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని ఆదోని సెబ్ సీఐ హరిక్రిష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణంలోని బావాజీపేట వద్ద పట్టణానికి చెందిన బోయ నరసింహులు అనే వ్యక్తి ఇంటి వద్దద కర్ణాటక మద్యం 10 బాక్సులను కలిగి ఉండగా గుర్తించి అరెస్టు చేసినట్లు చెప్పారు. మొత్తం ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అక్రమంగా ఎవరైనా కర్ణాటక మద్యాన్ని అమ్మినా, నిల్వ ఉంచినా, సరఫరా చేసినా అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు శివప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## విశ్వసనీయతకు మారు పేరు వైకాపా ప్రభుత్వం

- సిఎంతో వీడియోకాన్ఫరెన్స్‌లో జెసి,సహాచర ఎమ్మెల్యేలతో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి..
- జనవరి I నుంచి వైఎస్సార్ ఫించన్ కానుక ప్రారంభం...



**వెల్దుర్తి,డిసెంబర్28 ,ప్రభాతవార్త :** విశ్వసనీయతకు మారు పేరు వైకాపా ప్రభుత్వం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకలెక్టర్లు,ఎమ్మెల్యేలతో గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాయలయం నుంచి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ లో అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య,పత్తికొండ,ఆదోని,పాణ్యం,మంత్రాలయం,కోడుమూరు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జనవరి నుండి ఫించన్ల పెంపు,వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ చేయూత వంటి సంక్షేమ పథకాల కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు నియోజకవర్గం,మండల కేంద్రాలలో పాల్గొనాలని సూచించారు.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి జరిగిన మేలును ప్రజలకు వివరించాలన్నారు.నాడు ఎన్నికలకు 2 నెలల ముందు రూ.1 వెయ్యి ఉన్న ఫించన్‌ను వైకాపా ప్రభుత్వం వచ్చాక రూ.2,250 చేశామని,నేడు అది జనవరి నుంచి రూ.3వేలు చేస్తున్నామన్నారు.పొదుపుసంఘాల మహిళలకు,ఇలా అన్ని వర్గాల వారికి ఏమి చేశామో వివరించాలని సిఎం అన్నారు.సిఎం జగనన్న చెప్పిన విషయాలను తాము పరిగణనలోకి తీసుకొని ప్రజలకు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ,ఆదోని,పాణ్యం, మంత్రాలయం, కోడుమూరు ఎమ్మెల్యేలు కంగాటిశ్రీదేవి, సాయిప్రసాద్‌రెడ్డి,కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బాలనాగిరెడ్డి,డాక్టర్.జరదొడ్డి సుధాకర్,డిసీఎంఎస్ ఛైర్మెన్ సి.హెచ్.శిరోమణి,జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## కాళికామాత దేవాలయానికి ట్రస్టుకు ఎలాంటి సంబందం లేదు



**నంద్యాల డిశంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాలలో 16సంవత్సరాల క్రితము ఏర్పాటు చేసిన పేదలకు అనాదలకు ,వృద్దులకు సేవలు అందిస్తున్న కాళాకామాత సేవా ట్రస్టుకు కాళికామాత దేవాలయానికి ఎలాంటి సంబందము లేదని అర్వేటిశ్రీనివాసులు(వాసు) ట్రస్టు సభ్యులు చెప్పారు. నంద్యాల, పట్టణంలో వెలసిన కాళికామాతా దేవాలయంలో అభరణాలు దొంగిలించబడ్డాయిన నాగేశ్వరరావు అనే వ్యక్తి పిర్యాదు చేయడము డిప్యుటి కమీషరు విచారణకు రావడము జరిగింది.దీనితో అభరణాలు అర్వేటివాసు సొంతానికి సంబందించినవిగా తేలడముతో డిసి నివ్వెర పోయారు అనంతరము అర్వేటి వాసు విలేకర్లతో మాట్లాడుతూ కాళికామాతకు ఏటా ఉత్సవాల సమయలం కిరీటము,పాదులకు అలంకరించి అవి ముగిసిన పిదప మా ఇంటికి తీసుకుని వెల్లుతుంటే దొంగిలించారని పిర్యాదు చేశారు. వాటిని సంబందించిన ప్రతాలు కూడా ఉన్నాయని చూపించారు.మా సొంతానికి సంబందించినవి కనుక తిరిగి వాటిని ఇంటికి తీసుకుని వెళ్లు హక్కు మాకు ఉందని చెప్పారు.అలాగే కాళికామాత సేవా ట్రస్టు వ్యవహారముపై మాట్లాడుతూ మేము గత 16సంవత్సరాల నుండి కాళికాతా ట్రస్టును ఏర్పాటు చేసిన దాని ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. అనాదలకు, వృద్దులకు, పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు అందిస్తున్నామని చెప్పారు. వాటిని సంబందించిన ప్రూఫ్‌లు ఉన్నాయని చెప్పారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో గుండెపోటుకు ఇంజెక్షన్లు



**పత్తికొండ,డిసెంబర్28,ప్రభాతవార్త:** పత్తికొండ ప్రభుత్వాసుపత్రిలో గుండెపోటుకు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వారికి ఇచ్చే ఇంజెక్షన్ రీకాంబినెంట్ టిష్యూ లాస్మినోజా యాక్టివేటర్ ఇంజెక్షన్ అందుబాటు ఉంటుందని ఆమె తెలిపారు.పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన రంగయ్యకు గుండెపోటు రావడంతో వైద్యులు వెంకటేశ్వర్లు,కల్పన ఈ ఇంజెక్షన్ వేశారు.పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి అందుబాటులో ఉంచడం ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై ఉన్న శ్రద్దను తెలియపరుస్తుందని ఆమె తెలియజేశారు.ఇలాంటివి ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిందన్నారు.గుండెపోటు వస్తే సుదూర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరంలేదని ప్రభుత్వం ప్రజల వద్దకే ఇలాంటి ఇంజెక్షన్లను అందుబాటులోకి తీసుకువచి ్చందని ఆమె చెప్పారు.ఈ ఇంజెక్షన్ ఇచ్చేందుకు కర్నూలులో ట్రైనింగ్ కూడా పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు.అలాగే ఈ ఇంజెక్షన్లను నియోజకవర్గ కేంద్రాల్లోని ప్రభుత్వాసుపత్రులకు అందించి ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలియజేశారు.ప్రజారోగ్యం కోసం ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని ఈ ఇంజెక్షన్ వేసిన వెంటనే ఖాళీ బాక్స్‌ను ఉన్నతాధికారులకు పంపితే తిరిగి కొత్త ఇంజెక్షన్ పంపడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.ఈ ఇంజెక్షన్‌ను గుండెపోటుకు గురైన వారు వేయించుకుని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఆమె సూచించారు.

## గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**ఉయ్యాలవాడ,డిసెంబర్28,ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలోని ఆర్ జంబులదినె న్న గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాల పథకాలతో హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.గత ప్రభుత్వంలో పేద ప్రజల గురించి ఆలోచించేవారులేక వారు ఎన్నో ఇబ్బందులు పద్దారన్నారు.కాని వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత సంక్షేమ పథకాలు పొందుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు.అలాగే గ్రామంలో ఇంటింటికి వెళ్లి నవరత్న పథకాల గురించి వివరించడం జరిగింది.మన రా ష్ట్రం బాగుండాలంటే అలాగే సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలం టే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుణ్యవతమ్మ,ఎంపిడివో ఉమామహేశ్వరరావు,ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు,మండల అధికారులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడి మృతికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతాపం



**బనగానపల్లె,డిసెంబర్28,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని కైప గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు సాధుల సత్యనారాయణరెడ్డి బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కైప గ్రామంలోని మృతుడి స్వగృహానికి వెళ్లి సత్యనారాయణరెడ్డి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే వారి కుటుంబానికి తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వారికి భరోసానిచ్చారు.ఎమ్మెల్యే వెంట వైకాపా అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైకాపా జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## అవినీతి,అక్రమాలలో నెంబర్‌వన్ స్థానం ఆదోని ఎమ్మెల్యేదే..!



**ఆదోని,డిసెంబరు 28,ప్రభాతవార్త :** అభివృద్ధిలో ఆదోని ఎక్కడుందో అందరికీ తెలుసునని..అయితే అవినీతి,అక్రమాలు చేయడంలో ఇక్కడి ఎమ్మెల్యే మొదటి స్థానంలో ఉన్నారని నియోజకవర్గంలో దోచుకున్న సొమ్ముతో ఆస్తులను పెంచుకున్నారే తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే అక్రమాలపై ప్రశ్నించినందుకు తనపై,తన కుటుంబ సభ్యులపై చివరకు తన 80ఏళ్ల తల్లిపై కూడా నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారని టిడిపి మైనార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త ఉమ్మిసలీం ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో సిఎం డిఎఫ్,ఎంపి నిధుల ద్వారా బోర్లు నామమాత్రంగా వేసి కోట్ల రూపాయల నిధులు స్వాహా చేశారని తాను ఇటీవల ఆర్టిఐ యాక్ట్ ద్వారా సమాచారం పొంది ఆయా గ్రామాల్లో పరిశీలించి నిధుల స్వాహాను వెలుగులోకి తెస్తున్నట్లు తెలిపారు. ఒక్క గ్రామంలో నాలుగు నుంచి ఐదు చోట్ల బోర్లు వేశారని ఒక్కో బోరు వేయడానికి రూ.2లక్షలు చొప్పున నిధులు డ్రా చేసుకుని ఇటు ఆదోని ఎమ్మెల్యే,అటు కర్నూలు ఎంపి స్వాహా చేశారని ఆరోపించారు. ఆదోని మున్సిపాలిటీ గత 20సం॥లుగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ఉందని ఇక్కడ ఆయన చెప్పిన వారే చైర్మన్‌లుగా కొనసాగారని అయితే అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలు లేవని ఏడాదికి రూ.10కోట్ల పన్నులు వసూలు చేస్తున్నా ఎక్కడ చూసినా రోడ్లు,మురుగునీరు,కాలువలు సక్రమంగా లేవని,తాగునీరు మాత్రం కొన్ని ప్రాంతాల్లో వారానికి ఒకసారి మరికొన్ని ప్రాంతాల్లో నాలుగురోజులకోసారి వస్తున్నాయని ఆరోపించారు. ఇదే ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి రూ.3కోట్ల ఆదాయం ఉన్నా ప్రతిరోజు తాగునీరు వస్తున్నాయని,రోడ్లన్నీ అభివృద్ధి చెందాయని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సదుపాయం ఉందని ప్రజలకు అన్ని సదుపాయాలు ఉన్నా ఆదోనిలో ఎందుకు లేదని ప్రశ్నించారు. ముఖ్యంగా అనేకమంది ఆదోని అభివృద్ధి చెందలేదని అంటున్నారని దానిని తాను ఒప్పుకోనని తన ఇంటిపక్కనే ఎమ్మెల్యే ఇల్లు ఉందని గతంలో ఒక ఇల్లు ఉన్న ఎమ్మెల్యే ఇప్పుడు మరో భవనం కొనుగోలు చేశారని అలాగే ఈ ప్రాంతంలో 50సెంట్లు స్థలం ఉందని అనేక వాహనాలు ఉన్నాయని ఎమ్మెల్యే ఆయన కుమారుడు బయలుదేరితే అనేక వాహనాలు కాన్వాయ్ ఉంటుందని ఇది అభివృద్ధి కాదా..అని ఆయన ప్రశ్నించారు. హిందూస్మశాన వాటికలోని దహన సంస్కారాల మిషన్ రూ.1కోటికి కొనుగోలు చేస్తే దానిని కూడా మాయం చేశారని ఇలా అనేక అక్రమాలు చేశారని కనీసం ఒక్క శాతం అయినా ఆదోని నియోజకవర్గంపై దృష్టి పెట్టి ఉంటే ఎంతో అభివృద్ధి జరిగేదన్నారు. ఇక్కడ యువతకు ఉపాధి లేక దూర ప్రాంతాలకు వలస పోతున్నారని గత 20ఏళ్లలో ఒకరికి కూడా ఎమ్మెల్యే ఉపాధి కల్పించలేదని ఇలాంటి వారిని మరలా ఎన్నుకోవాలా..అని ప్రశ్నించారు. తను చెప్పింది అవాస్తవమని నిరూపిస్తే తాను ఇల్లు ఖాళీ చేసివెళ్లిపోతానని తమ సవాళ్లను ఎమ్మెల్యే స్వీకరిస్తారా..అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు విజయ్,సమీర్,షేర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల జీవితాలతో అడుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి




**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 28, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలు తమ న్యాయమైన కోర్కెలను నేరవేర్చాలని 17 రోజులుగా నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జీవితాలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుకుంటున్నారని కరూ న్లు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బి టి నాయుడు పేర్కొన్నారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ వర్కర్లకు అడ్డమైన హామిలిచ్చారని వారి మాటలు నమ్మిన అంగన్‌వాడీ వర్కర్లు వైసీపీకి మద్దతుగా జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించారని అయితే అధికారంలోకి వచ్చిన తరువాత వారి జీవితాలతో అడుకుంటున్నారని అరోపించారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు నేరవేర్చాల్సిన బాధ్యత వైసీపీ ప్రభుత్వంపై ఉందన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తు వారిని కించపరిచేవిధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఈసందర్భంగా ప్రశ్నించారు. రాజకీయ కక్షతో అంగన్‌వాడీ కార్యకర్తను వైసీపీ నాయకుడు ట్రాక్టర్‌తో తొక్కించి హత్యచేయించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడంలో కూడ అంగన్‌వాడీలు పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో మీ అందరి అశీస్సులతో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే అంగన్‌వాడీ వర్కర్ల, హెల్ప్‌ర్ల న్యాయమైన కోర్కెలను నేరవేర్చి మీకు న్యాయం చేస్తారని మీరు రానున్న ఎన్నికల్లో టిడిపికి అండగా నిలవాలని బిటి నాయుడు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్, కర్నూలు జిల్లా టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ముంతాజ్, టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు హనుమంతరాయచౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షెక్షావలి, జిల్లా టిడిపి కార్యదర్శి కష్ణయ్య, రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి**



**బండిఆత్మకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర భవిష్యత్తు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పార్నపల్లెలో గురువారం బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా బుడ్డా మాట్లాడుతూ సైకో జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధిలో వెనకబడ్డ రాష్ట్రాన్ని బాగుచేసేది చంద్రబాబు మాత్రమే అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అవినీతి అరాచకపాలనతో విసిగిపోయిన ప్రజలు తెలుగుదేశం పార్టీ రాకకోసం ఎదురుచుస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెబుతారని టిడిపి అధికారంలో వస్తుందన్న అశాభావం వ్యక్తం చేశారు. మహిళా ఆర్థికాభివృద్ధి, యువకుల ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొల్లవరం మహేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు మురళిధర్‌రెడ్డి, బుల్లెట్ రాఘవరెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, హేమసుందర్‌రెడ్డి, వెంగళ్‌రెడ్డిపేట శ్రీనివాసులు, సర్పంచ్ యలగల రామచంద్రుడు, పెద్దినేని పెద్దన్న, డిష్ రామలింగం, కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**కర్నూలుకలెక్టరేట్,డిసెంబర్28,ప్రభాతవార్త:** 1885వ సంవత్సరం డిసెంబర్ 28వ తేదిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ఆనాటి పెద్దలు మహాత్మా గాంధీ,జవహర్‌లాల్ నెహ్రూ,అంబేద్కర్ సభ్యులుగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందని ఈ సందర్భంగా స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు బాబురావు జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిందని సర్వమతాలను సమాన దృష్టితో ప్రజాపాలన సాగించిందని ఎంతో మంది సామాన్య కార్యకర్తలను నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందని గల్లీ నాయకులను కూడా ఢిల్లీకి పంపిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోవు ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అయితే మన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా,ప్రత్యేక ప్యాకేజి వస్తాయని కావునా ప్రతిఒక్కరు కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా స్థానిక పాతబస్టాండ్ నందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ గావించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప,పీసీసీ ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్‌బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్,ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రమీలా,సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు వెంకటసుజాత మరియు వివిధ మైనార్టీ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**ఆదోని రూరల్,డిసెంబరు 28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని గురువారం ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల్లో ఉండవలసిన రాంప్,టాయిలెట్స్, తాగునీరు,విద్యుత్ సదుపాయాలు పక్కాగా ఉండేటట్లు చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాల తనిఖీ :** సంతెకూడ్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను గురువారం ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులను,టాయిలెట్స్, వంట గది పరిసర ప్రాంతాలను పరిశీలించి పాఠశాల రికార్డులు తనిఖీ చేసి ప్రతి తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడుతూ వారి నైపుణ్యతను గమనించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశ్యంలో ఉపాధ్యాయులుగా మీవంతు కృషి కీలక భాద్యతలు పోషించాలని సూచించారు. అదేవిధంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా కబడ్డీ క్రీడాకారులతో కరచాలనం తీసుకుని టాస్ ఎగరవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఐజయ్య



**నందికొట్కూరు, 28,ప్రభాతవార్త:** పోలీసు దత్తత గ్రామమైన దామగట్లలో క్రిస్మస్ పండుగను పురస్కారించుకొని జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలు సి.ఎస్.ఐ. సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. 18 జట్లు పాల్గొనగా బుధవారం అర్ధరాత్రి వరకు జరిగిన ఈ పోటీలను నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎక్కలదేవి ఐజయ్య పరిశీలించారు. అనంతరం ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన హార్యాన జట్టు మొదటి స్థానం సాధించగా, తమిళనాడు జట్టు రెండవ స్థానం సాధించింధి. విజేతలను అభినంధించి బహుమతులను మాజీ ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ మాధవరం సుశీలమ్మ, ఉప సర్పంచ్ రత్నం, సంఘ పెద్దలు పాల్గొన్నారు.